www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్తపత్రిక
బుధవారం
04-03-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 74
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 10

ఇస్నాపూర్ మున్సిపల్


## వైస్ చైర్ పర్సన్ పై అనర్హత వేటు

8వ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల మాధవి అభ్యర్థిత్వం రద్దు

కాంగ్రెస్ విప్ ధిక్కరణ ఫిర్యాదు పై అనర్హత వేటు వేసిన అధికారులు




5




# కిడ్నీ వ్యాధిగ్రస్తుల ఆర్తనాదాలు!

3

- దూర ప్రయాణాలతో శారీరక, ఆర్థిక భారం
- రామాయంపేటలో సెంటర్ మంజూరైనా నిర్వహణ జాప్యం
- పాలకులు, అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు

### డయాలసిస్ సెంటర్ లేక రోగుల అవస్థలు

రామాయంపేట పట్టణంలో డయాలసిస్ కేంద్రం లేకపోవడం వల్ల కిడ్నీ వ్యాధిగ్రస్తుల పరిస్థితి దయనీయంగా మారింది. నిత్యం పెరుగుతున్న రోగుల సంఖ్యకు అనుగుణంగా, రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ( కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ) డయాలసిస్ సేవలు అందుబాటులో లేకపోవడంతో బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రామాయంపేట పట్టణంలో సుమారు 5 కోట్ల రూపాయల వ్యయంతో అత్యాధునికంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి భవనం ఉన్నప్పటికీ, అందులో అత్యవసర సేవలు ప్రారంభించకపోవడంపై స్థానికులు, రోగుల బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం పెరుగుతున్న రోగుల సంఖ్యకు అనుగుణంగా ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సేవలు అందుబాటులో లేకపోవడంతో బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

రామాయంపేట, (సిరి న్యూస్ )

## ప్రమాదాలకు నిలయంగా బ్రిడ్జిలు!

- అల్లాపూర్, వెంకటాపూర్ రహదారిలో ప్రమాదాలు
- నల్గొండ-బొంబాయి వయా సంగారెడ్డి లింకు రోడ్డు

2



## అక్రమ నిర్మాణాలకు దొంగ చాటుగా మట్టి తరలింపు

- అధికార పార్టీ అండదండలతో
- కూచారం కు చెందిన మట్టి మాఫియా డాన్ ఆగడాలు
- అడ్డుకున్న అధికారులు

2





# లిక్కర్ కిక్కు..

### అడ్డగోలుగా వెలుస్తున్న బెల్ట్ షాపులు

- పల్లెల్లో గుట్టుగా సాగుతోన్న మత్తు వ్యాపారం
- ఆధ్యాత్మిక క్షేత్రాల్లో ఏరులై పారుతున్న మద్యం అమ్మకాలు
- పెరిగిపోతున్న రోడ్డు ప్రమాదాలు
- ఆర్థికంగా చితికిపోతున్న పేద కుటుంబాలు
- ఉమ్మడి జిల్లాలో 8 వేలకు పైగా బెల్ట్ షాపులు
- ప్రతినెలా రూ. 20 కోట్లు అక్రమంగా వెనకేసుకుంటున్న వ్యాపారులు

4

లిక్కర్ కిక్కు పల్లె పల్లెకు పాకుతోంది. మద్యం ఏరులైపారి గడప గడపను తడుపుతోంది. గొలుసుకట్టు దుకాణాలతో గల్లీ గల్లీలో కొలువుదీరిన ఈ గ"మత్తు" వ్యాపారం మెతుకుసీమ కొంపలు కూల్చుతోంది. ఉదయం 6 గంటల నుంచి అర్ధరాత్రి ఒంటి గంట వరకు మద్యం అందుబాటులో ఉండటంతో మద్యం ప్రియులు నిత్యం నిషాలో మునిగిపోతున్నారు. ఫలితంగా వారు ఆర్థికంగా చితికి పోవడమే కాకుండా వారి కుటుంబాలు కూడా చితికిపోతున్నాయి. అక్కడక్కడ మద్యం మత్తులో గొడవలు జరగడంతో పాటు నేరాలూ చోటుచేసుకుంటున్నాయి. తప్పతాగి వాహనాలు నడుపుతున్న కొందరు తమ విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఎక్సైజ్, పోలీస్ అధికారులకు తెలిసినా వారు 'మామూలు'గా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఆధ్యాత్మిక క్షేత్రాల్లో సైతం మద్యం ఏరులై పారుతోంది. ప్రతినెలా రూ 20 కోట్లు లిక్కర్ సిండికేట్ అక్రమంగా వెనకేసుకుంటుందనే విమర్శలున్నాయి.


మెదక్ ప్రతినిధి, (సిరి న్యూస్)

# ప్రమాదాలకు నిలయంగా బ్రిడ్జిలు!

- అల్లాపూర్, వెంకటాపూర్ రహదారిలో ప్రమాదాలు
- నల్గొండ-బొంబాయి వయా సంగారెడ్డి లింకు రోడ్డు

**తూప్రాన్ మార్చి 3(సిరిన్యూస్):** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డు అల్లాపూర్ శివారులో గల వాగు బ్రిడ్జి ప్రమాదాలకు నిలయంగా మారింది. ఏళ్ళ తరబడి నుండి బ్రిడ్జి కుంగిపోయిన ప్రదేశంలో ఆర్అండ్ బి అధికారులు పనులు చేపట్టక పోవడంతో ప్రజలు, ప్రయాణీకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ బ్రిడ్జిపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఇటీవలిగా ఒకరిద్దరు వాహనదారులు మరణించారని, నిత్యం రద్దీగా ఉండే రోడ్డునే పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గజ్వేల్ నుండి సంగారెడ్డి-బొంబాయి లింక్ రోడ్డుగా వాడకంలో ఉన్న రోడ్డు ఎంతో రద్దీగా వాహనాల రాకపోకలు జరుగుతాయి. ఇటీవలే ఎన్ హెచ్ 161 ఏగా పేరు మారినా పనితీరు మాత్రం మారకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. తూప్రాన్ మున్సిపల్ పరిధిలో ఎక్కడో ఒకచోట బ్రిడ్జిల వద్ద ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. 10వ వార్డు వెంకటాపూర్ వద్ద బ్రిడ్జి 50 సంవత్సరాలకు పూర్వం నిర్మించారు. ఈ బ్రిడ్జి చిన్నదిగా ఉండడంతో తరచుగా లారీల ప్రమాదాలతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నా అధికారులు మాత్రం స్పందించడం లేదని విమర్శిస్తున్నారు. కనీసం మరమ్మతులు చేయకపోవడం పట్ల గ్రామస్తులు, ప్రజలు తీవ్రమైన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని నిత్యం వందల సంఖ్యలో భారీ వాహనాలు తిరగడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.















# అక్రమ నిర్మాణాలకు దొంగ చాటుగా మట్టి తరలింపు

- అధికార పార్టీ అండదండలతో
- కూచారం కు చెందిన మట్టి మాఫియా డాన్ ఆగడాలు
- అడ్డుకున్న అధికారులు

**మనోహరాబాద్, మార్చి 3 (సిరి న్యూస్) :**అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలకు అక్రమంగా మట్టిని తరలిస్తున్న వాహనాలను గ్రామపంచాయతీ అధికారులు పట్టుకున్నారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామ పరిధిలో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ అక్రమ నిర్మాణాల కు అధికార పార్టీ నాయకుల అండదండలతో మండలంలోని కూచారం గ్రామానికి చెందిన ఒక మట్టి మాఫియా డాన్ మట్టిని తరలిస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న పరిశ్రమలకు గ్రామ కార్యదర్శి పలు మార్లు నోటీసులు జారీ చేశారు. అవేవీ పట్టించుకోకుండా రాత్రి సమయాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ బడా నాయకుల అండదండలతో మండలంలోని కూచారం గ్రామానికి చెందిన మట్టి మాఫియా డాన్ అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న విషయం తెలుసుకున్న అధికారులు అక్కడికి వెళ్లి అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న గ్రామ కార్యదర్శి పలుమార్లు నోటీసులు జారీ చేశారు. తనకు అధికార పార్టీ నాయకులు అండగా ఉన్నారని రెచ్చిపోతున్నారనీ , ఇస్తాను సారంగా వ్యవహరిస్తున్న కట్టడాలపై కటిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. అదే కాకుండా అక్రమంగా రాత్రి సమయాల్లో మట్టి రావాణకుడా చేస్తూ కొందరి నాయకుల అండతో అక్రమాలకు పాల్పడుతున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంపై ఉన్నత అధికారులు స్పందించి అక్రమ కట్టడాల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా గత నెల రోజుల క్రితం కూచారం గ్రామానికి చెందిన మట్టి మాఫియా డాన్ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి దందాను నిర్వహించడంతో పలువురు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు తూప్రాన్ సీఐ రెడ్ హ్యాండ్ గా వాహనాలను పట్టుకొని సీజ్ చేసి కేసులు నమోదు చేశారు. ఐనా ఆ మట్టి మాఫియా డాన్ తనకు అధికార పార్టీ బడా నాయకుల అండదండలు ఉన్నాయంటూ మండల అధికారులతో చెప్పడం వల్ల అధికారులు సైతం ఏమీ చేయలేకపోతున్నారు. ఇదే అదునగా భావించిన ఆ మట్టి మాఫియా డాన్ ఏకంగా మేడ్చల్ ప్రాంతానికి అక్రమంగా మట్టినీ తరలిస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా బడా నాయకులు స్పందించి ఇలాంటి మట్టి మాఫియా గాళ్ళకు సపోర్ట్ చేయవద్దంటూ మండల ప్రజలు కోరుతున్నారు








# కిడ్నీ వ్యాధిగ్రస్తుల ఆర్తనాదాలు!




- దయాలసిస్ సెంటర్ లేక రోగుల అవస్థలు
- దూర ప్రయాణాలతో శారీరక, ఆర్థిక భారం
- రామాయంపేటలో సెంటర్ మంజూరైనా నిర్వహణ జాప్యం
- పాలకులు, అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు

**రామాయంపేట పట్టణంలో దయాలసిస్ కేంద్రం లేకపోవడం వల్ల కిడ్నీ వ్యాధిగ్రస్తుల పరిస్థితి దయనీయంగా మారింది. నిత్యం పెరుగుతున్న రోగుల సంఖ్యకు అనుగుణంగా, రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ( కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ) దయాలసిస్ సేవలు అందుబాటులో లేకపోవడంతో బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రామాయంపేట పట్టణంలో సుమారు 5 కోట్ల రూపాయల వ్యయంతో అత్యాధునికంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి భవనం ఉన్నప్పటికీ, అందులో అత్యవసర సేవలు ప్రారంభించకపోవడంపై స్థానికులు, రోగుల బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం పెరుగుతున్న రోగుల సంఖ్యకు అనుగుణంగా ప్రభుత్వ ఆసుపత్రిలో దయాలసిస్ సేవలు అందుబాటులో లేకపోవడంతో బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.**


**రామాయంపేట, (సిరి న్యూస్ )**

## దూర ప్రయాణాలతో పెరుగుతున్న ఆర్థిక, శారీరక భారం

ప్రస్తుతం రామాయంపేట, చిన్న శంకరం పేట, నాల్సింగి, నిజాంపేట, కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండల కేంద్రం నుండి సుమారు 50 మందికి పైగా రోగులు దయాలసిస్ సేవలు పొందుతున్నట్లు అంచనా. వీరంతా ప్రతివారం రెండు నుంచి మూడు సార్లు దయాలసిస్ చేయించుకోవడానికి కామారెడ్డి, మెదక్, సిద్దిపేట లేదా హైదరాబాద్ వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ఒక్కో దయాలసిస్ సెషన్‌కు ప్రయాణ ఖర్చులు దయాలసిస్ పేషెంట్లకు తలకు మించిన భారంగా మారుతుంది. అలాగే దయాలసిస్ చేయించుకున్న తర్వాత రోగులు తీవ్ర నీరసానికి గురవుతారు. అటువంటి స్థితిలో గంటల తరబడి ప్రయాణం చేయడం వారి ఆరోగ్యాన్ని మరింత క్షీణింపజేస్తోంది.

## అవకాశం ఉన్నా.. కేంద్రం ఎందుకు లేదు?

రామాయంపేట పట్టణం జాతీయ రహదారిపై ఉండటంతో, చుట్టుపక్కల గ్రామాలకు ఇది కేంద్ర బిందువుగా ఉంది. ఇక్కడ దయాలసిస్ సెంటర్ ఆవశ్యకత చాలా ఎక్కువగా ఉంది. కోట్లాది రూపాయలతో నిర్మించిన నూతన ఆసుపత్రిలో సేవలను విస్తరించకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రామాయంపేటలో దయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉన్నప్పటికీ, ఇప్పటివరకు అధికారులు గానీ, ప్రజాప్రతినిధులు గానీ పట్టించుకోలేదు, ఆ దిశగా చర్యలు తీసుకోలేకపోయారు.






## మా కష్టాలు ఎవరికి చెప్పుకోవాలి?

"కిడ్నీ వ్యాధిగ్రస్తుల ఆరోగ్యంతో ఆటలాడకుండా, తక్షణమే రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక దయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిచ్చి, త్వరగా స్పందించాలని బాధితులు, సామాజిక కార్యకర్తల డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సానుకూలంగా స్పందించి, త్వరితగతిన దయాలసిస్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని రోగులు కోరుతున్నారు. లేనిపక్షంలో పరిస్థితి మరింత విషమించే ప్రమాదం హెచ్చరిస్తున్నారు.

## దయాలసిస్ సెంటర్ మంజూరు అయింది.. వారంలో స్థల పరిశీలన..

రామాయంపేటకు దయాలసిస్ సెంటర్ మంజూరు అయిందని, ఒక వారం రోజుల్లో స్థల పరిశీలన జరుగుతుందని స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిండెంట్ లింబాద్రి సిరి పత్రిక విలేకరికి తెలిపారు.






# లిక్కర్ కిక్కు..

## అడ్డగోలుగా వెలుస్తున్న బెల్ట్ షాపులు

- ఆధ్యాత్మిక క్షేత్రాల్లో ఏరులై పారుతున్న మద్యం అమ్మకాలు
- పెరిగిపోతున్న రోడ్డు ప్రమాదాలు
- ఆర్థికంగా చితికిపోతున్న పేద కుటుంబాలు
- ఉమ్మడి జిల్లాలో 8 వేలకు పైగా బెల్ట్ షాపులు
- ప్రతినెలా రూ. 20 కోట్లు అక్రమంగా వెనకేసుకుంటున్న వ్యాపారులు

### పల్లెల్లో గుట్టుగా సాగుతోన్న మత్తు వ్యాపారం

**మెదక్ ప్రతినిధి, మార్చి 03(సిరి న్యూస్)** ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా బెల్ట్ షాపులేని పల్లె లేదంటే ఆశ్చర్యం కలుగక మానదు. లైసెన్స్ షాపుల్లో మాత్రమే మద్యం అమ్మాలి. సులువుగా డబ్బు సంపాదించాలనుకున్న మద్యం వ్యాపారులు సిండికేట్ లుగా మారి బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారు. గ్రామాల్లోని చిన్న చిన్న దుకాణాలు, ఇళ్లలో స్టాక్ ఉంచు కొని జోరుగా మద్యం అమ్మకాలు జరుపుతున్నారు. దీంతో బెల్ట్ షాపుల సంఖ్య రోజురోజుకూ పెరుగు తోంది. వీటిని అరికట్టాల్సిన ఎక్సైజ్, పోలీస్ శాఖ అధికా రులు 'మామూలు'గా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఆడపాదడపా దాడులు నిర్వహించి నామ మాత్రంగా కేసులు నమోదు చేస్తున్నారు. వాటిని పూర్తిగా నిర్మూలించడంలో మాత్రం విఫలం అవుతు న్నారు. ఫలితంగా బెల్ట్ షాపులు యథేచ్ఛగా మనుగడ సాగిస్తున్నాయి. పట్టణాల్లోని మద్యం షాపుల నిర్వా హకులు తమ వ్యాపారం పెంచుకోవడానికి బెల్ట్ షాపు లకు అండగా ఉంటున్నారు. వీరి వద్ద నుంచే బెల్ట్ షాపుల నిర్వాహకులు మద్యం కొనుగోలు చేస్తారు. రహస్యంగా ఆటోలు, ఇతర వాహనాల ద్వారా మద్యాన్ని పల్లెలకు తరలిస్తున్నారు. పట్టణాల్లో కంటే అధిక ధర లకు విక్రయిస్తున్నారు. ఉదయం 6 గంటల నుంచి అర్ధరాత్రి ఒంటి గంట వరకు కూడా బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలు సాగుతున్నాయి. పల్లెల్లో కూలీ నాలీ చేసుకొని బతికేవారు ఎక్కువగా ఉంటారు. వీరే ఎక్కువగా మద్యం తాగుతూ ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్నారు. ఆరోగ్య సమస్యలు కోని తెచ్చుకుంటున్నారు. యువకులు సైతం మద్యానికి బానిసలవుతున్నారు. బెల్టుషాపుల నిర్వాహకులు తమ వ్యాపారం సజావుగా సాగేందుకు ఎక్సైజ్, పోలీస్ అధికారులకు మామూళ్లు ముట్టజెప్పుతున్నారన్న విమర్శలూ వెల్లువెత్తుతున్నాయి.



### ఆధ్యాత్మిక క్షేత్రాల్లో ఏరులై పారుతున్న మద్యం..

ఆధ్యాత్మిక క్షేత్రాల వద్ద ఏడుపాయల్లో మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. ఏడుయపాయల్లోని వన దుర్గామాత ఆలయ సమీపంలోని అన్ని కిరాణా దుకాణాల్లో మద్యం విక్ర యాలు జోరుగా జరుగుతున్నాయి. వ్యాపారులంతా సిండికేట్ గా మారీ అధికారులకు పెద్ద ఎత్తున ముడుపులు ముట్టజెప్పి తమ లిక్కర్ దందాను దర్జాగా సాగిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. పైగా ఇక్కడ మద్యం ధరలు అమాంతం పెంచి అమ్ముతున్నారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోవడం లేదు. ఇక్కడకు వచ్చే సందర్శకులు కొందరు మాంసం.. మద్యంతో జల్సాలు చేస్తుంటారు. ఈ క్రమంలో తప్పతాగిన వాహనదారులు తిరుగు ప్రయణంలో ప్రమాదాలకు గురవుతూ విలు వైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. సందర్శకులు ఎక్కువగా వచ్చే ఆదివారాల్లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. మద్యం మత్తులో యాక్స్ డెంట్ లతో పాటు మంజీరలో పుణ్య స్నానాలకు వెళ్లి నీటమునిగి చనిపోయిన ఘటనలూ ఎన్నో ఉన్నాయి. అయినా బెల్ట్ షాపు లను మూసివేయించేందుకు అధికారులు ముందుకు రాక పోవడం గమనార్హం. మరోవైపు శివ్వంపేట మండలం సికింద్లపూర్ లోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, కౌడిపల్లి మండలంలోని తునికి నల్లపోచమ్మ ఆలయం వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం అమ్మ కాలు జోరుగా సాగుతుంటాయి. జాతర సమయాల్లో ఆయా దేవాలయాల వద్ద మద్యం ఏరులై పారుతోంది.జిల్లాలోని పలు దాబాల్లో మద్యం జోరుగా సాగుతున్న పోలీసులు పట్టించుకోవడం లేదు. పోలీస్, ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి బెల్ట్ దందా అరికట్టాలని ప్రజా సంఘాల నేతలు, మహిళా సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

### కేటాయించిన స్టాక్ లో 50 శాతం బెల్ట్ షాపులకే

ఉమ్మడి మెదక్ జిల్లాలో లిక్కర్ మాఫియా అక్రమ సంపాదన కోసం అడ్డదారులు తొక్కుతోంది. ఊరూరా ఇష్టారాజ్యాంగ వెలిసిన బెల్ట్ షాపులకే 50 శాతం సరుకును సరఫరా చేస్తూ ఎమ్మార్పీకి మించి విక్రయిస్తున్నా రు. ఉమ్మడి జిల్లా పరిధిలో సుమారు 8 వేలకు పైగా బెల్టు షాపుల ద్వారా ప్రతినెలా రూ.20 కోట్లకు పైగానే అక్రమంగా వెనకేసుకుంటున్నారు. వ్యాపారులు ఎక్కడికక్కడ సిండికేట్ గా మారి బహిరంగంగా ఈ ఇల్లిగల్ దందా నడిపిస్తున్నా.. ఆబ్కారీ శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు. మొత్తమ్మీద ఇటు లిక్కర్ సిండికేట్ అటు ఆబ్కారొళ్లు కలిసి మందుబాబులను నిండాముంచుతున్నారు.



## ఇస్నాపూర్ మున్సిపల్

# వైస్ చైర్ పర్సన్ పై అనర్హత వేటు




### 8వ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల మాధవి అభ్యర్థిత్వం రద్దు

### కాంగ్రెస్ విప్ ధిక్కరణ ఫిర్యాదు పై అనర్హత వేటు వేసిన అధికారులు



**పటాన్ చెరు, మార్చి 3, (సిరి న్యూస్)** ఇస్నాపూర్ మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల నేపథ్యంలో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు సంచలనంగా మారాయి. ఇస్నాపూర్ మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు అధీకృత ఎన్నికల అధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున చైర్మన్ అభ్యర్థిగా నీలం కవిత, వైస్ చైర్మన్ అభ్యర్థిగా అల్లంగారి లక్ష్మీ బరిలో నిలిచారు. కాంగ్రెస్ పార్టీ అధీకృత విప్ గా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, ఆయా అభ్యర్థులకు అనుకూలంగా ఓటు వేయాలని పార్టీ కౌన్సిలర్లకు ఆదేశాలు జారీ చేశారు. అయితే, ఎన్నికల సమయంలో 8వ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల మాధవి చైర్మన్ ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థికి అనుకూలంగా ఓటు వేశారు. అలాగే, వైస్ చైర్మన్ ఎన్నికలో పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వకుండా స్వయంగా పోటీ చేసి విజయం సాధించారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన విప్ అధీకృత ప్రతినిధి నిర్మలా జగ్గారెడ్డి ఈ నెల 18వ తేదీన లిఖితపూర్వక ఫిర్యాదు చేసి, పట్లోళ్ల మాధవి విప్‌ను ధిక్కరించినట్లు ఎన్నికల అధికారి శ్రీకాంత్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన అధికారి పట్లోళ్ల మాధవికి షోకాజ్ నోటీసు జారీ చేసి, ఆమె సమాధానం స్వీకరించిన అనంతరం అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించారు. అనంతరం మార్చి 2న పట్లోళ్ల మాధవి సభ్యత్వాన్ని రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయాన్ని జిల్లా ఎన్నికల అధికారి సంగారెడ్డి కలెక్టర్ కు, అలాగే రాష్ట్ర ఎన్నికల అధికారికి తగు సమాచార నిమిత్తం తెలియజేశారు. సోమవారం రోజున ఇస్నాపూర్ మున్సిపాలిటీ తొలి సమావేశం నిర్వహించిన మరుసటి రోజే వైస్ చైర్ పర్సన్ పైన అనర్హత వేటు పడడంతో ఈ పరిణామం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీ విప్ దికరించడంతో వైస్ చైర్ పర్సన్ అనర్హత వేటుపడడంతో కాంగ్రెస్ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక ఏంటనేది వేచి చూడాలి.




# ఆటో కంపెనీలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం

- పెద్ద ఎత్తున ఎగిసిపడిన మంటలు
- కాలిపోయిన ఆటోలు

**మనోహరాబాద్, మార్చ్ 3. సిరి న్యూస్.** ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో పలు ఆటోలు కాలిపోయాయి. ఈ సంఘటన మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి పారిశ్రామికవాడలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికంగా ఉన్న ఎంఎల్ఆర్ ఆటో పరిశ్రమలో అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో భారీగా మంటలు చెలరే గడంతో అక్కడ ఉన్న కొన్ని ఆటోల తో పా టు స్క్రాప్ వస్తువులు దగ్ధమయ్యాయి. ఆటో కంపెనీ చుట్టుపక్కల గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టగా ఎండ తీవ్రత, గాలి వల్ల మంటలు అంటుకొని వేగంగా సమీపంగా ఉన్న ఆటో కంపెనీకి చేరుకొని అక్కడ ఉన్న చెత్త ప్లాస్టిక్ అంటుకుని అక్కడే ఉన్న కొన్ని ఆటోలు కాలిపోయాయి. పరిశ్రమ యజమానులు ఇచ్చిన సమాచారం మేరకు ఫైర్ ఇంజన్ వాహనం ఘటన స్థలానికి చేరుకొని మంటలు నియంత్రణకు కృషి చేశారు. పరిశ్రమలో విధులు విధులు నిర్వహించే కార్మికులకు , ఉద్యోగులకు ఇలాంటి ప్రాణ నష్టం జరగలేదని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఎంత నష్టం అయిందనే స్పష్టమైన విషయం పరిశ్రమ యజమానులు చెప్పలేరు.





# రైల్వే సదుపాయాల విస్తరణకు కసరత్తు

- రైల్వే జీఎంను కలిసిన ఎంపీ రఘునందన్ రావు

**రామచంద్రపురం(సిరి న్యూస్ 03):** మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్‌ను కలిసి మెదక్ పార్లమెంట్ పరిధిలో రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధిపై చర్చించారు. తెల్లాపూర్‌లో నిర్మాణంలో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జ్ (RUB) పనులను వేగవంతం చేయాలని, ఎంఎంటిఎస్ సేవలను విస్తరించాలని, ఈదుల నాగులపల్లి వద్ద రైల్వే టెర్మినల్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అలాగే తెల్లాపూర్ ఎంఐజి ప్రాంతంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి డీపీఆర్ సిద్ధం చేయాలని కోరారు. అక్కన్నపేట స్టేషన్‌లో అజంతా, రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు నిలుపుదల కల్పించాలని, చిన్నకోడూరు స్టేషన్ పనులు ప్రారంభించి కొమురవెల్లి స్టేషన్‌ను త్వరగా ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం ప్రాంతీయ రవాణా సదుపాయాల మెరుగుదలకు కీలక ముందడుగుగా నిలుస్తుందని ఎంపీ పేర్కొన్నారు.





## మున్సిపల్ వైస్ చైర్పర్సన్ రేణుక చిరు ఆధ్వర్యంలో

# కౌన్సిలర్ జన్మదిన వేడుకలు

**సదాశివపేట. మార్చి 3. (సిరి న్యూస్)** బుధవారం నాడు 18వ వార్డు కౌన్సిలర్ నికిత బిట్ల ప్రేమ్ కుమార్ జన్మదిన వేడుకలను మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ రేణుక చిరు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువా వేసి పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్పర్సన్ రేణుక చిరు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని మనసారా ప్రార్థిస్తున్నానని తెలిపారు. కౌన్సిలర్ బిట్ల నిఖిత ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ కౌన్సిలర్లు సజ్జి, నర్సింలు, మిలిగిరి పేట సర్పంచ్ షాబుద్దీన్, కలీమ్ ఖురేషి, విష్ణువర్ధన్ రెడ్డి, వసీం భాయ్, కోడూరు శరత్ చంద్ర, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్, ఈశ్వర్ మార్కండేయ మందిర చైర్మన్ వెంకన్న బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాజేద్, విజయ్, నరసింహ యాదవ్, సిద్దూ, మోయిజ్, శ్రీను, దిలీప్, జీవన్, వరుణ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయ భూముల ఆక్రమణపై మంత్రికి ఫిర్యాదు



**మనోహరాబాద్, మార్చ్ 3. సిరి న్యూస్** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల పరిధిలో గల దేవాదాయ శాఖకు చెందిన దాదాపు మూడు ఎకరాల భూమిని ప్రైవేటు వ్యక్తులు, కొందరు రియల్టన్ను అధికారులతో కలిసి అక్రమంగా వారి పేరు మీదికి దేవాదాయ భూమిని మార్చుకొని వెంచర్ నిర్మాణం చేపడుతున్నారని న్యాయవాది కారుపోతుల రేవంత్ , న్యాయ విద్యార్థి చెలిమెల మణివర్ధన్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను హైదరాబాదులో కలిసి ఆక్రమణకు గురైన దేవాదాయ భూమిని కాపాడాలని, అదే విధంగా నిబంధనలను ఉల్లంఘించి దేవాదాయ భూమిని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టిన అధికారులపై చర్యలు తీసుకోవాలని మంత్రి కి వివరించామన్నారు. మంత్రి సానుకూలంగా స్పందించి అధికారులతో చర్చించి నివేదిక తెప్పించుకుని తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారన్నారు. ఇప్పటికైనా అధికారులు, స్థానిక నాయకులు దేవాదాయ భూమినీ కాపాడి ఆ స్థలంలో దేవాలయం నిర్మించాలని లేనియెడల న్యాయపోరాటానికైనా సిద్ధమని వారు వెల్లడించారు.

# పోయిన సెల్ ఫోన్ దొరికింది




**తూప్రాన్ మార్చ్ 03 సిరి న్యూస్** తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టోల్గేట్ సమీపంలో గత ఐదు నెలల క్రితం దొంగిలించబడ్డ సెల్ ఫోన్ ను మంగళవారం రోజు తూప్రాన్ ఎస్ఐ గంగరాజు బాధితునికి అందించారు మెదక్ జిల్లా హవేలీ ఘనాపూర్ మండలం సెమాన్ పూర్ గ్రామానికి చెందిన పోతురాజు రవికి సంబంధించిన సెల్ ఫోన్ ను పోలీస్ టెక్నికల్ సహాయంతో పోలీస్ సిబ్బంది కనుగొని తిరిగి బాధ్యతునికి అప్పగించామని తూప్రాన్ ఎస్ఐ గంగరాజు తెలిపారు నా సెల్ ఫోన్ ఐదు నెలల తరువాత తిరిగి మళ్లీ నాకు ఫోన్ అప్పగించిన తూప్రాన్ పోలీస్ వారికి ధన్యవాదాలు తెలిపిన పోతురాజు రవి

## రేణుక ఎల్లమ్మ దేవి కళ్యాణానికి

# పిసిసి అధ్యక్షునికి ఆహ్వానం



**మనోహరాబాద్, మార్చి 3. సిరి న్యూస్** మండల కేంద్రమైన మనోహరాబాద్ లో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి దేవాలయ 12వ వార్షికోత్సవాన్ని ఈనెల 9, 10 వ తేదీలలో రెండు రోజులపాటు కల్యాణ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మనోహరాబాద్ మాజీ ఉపసర్పంచ్ ర్యాకల నర్సింగరావు గౌడ్, మాజీ ఎంపీటీసీ ర్యాకల కృష్ణ గౌడ్, కొంపల్లి మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్ లు తెలిపారు. రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ ఉత్సవానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను మంగళవారం హైదరాబాదులో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశామని వారు తెలిపారు. పీసీసీ అధ్యక్షుడు సానుకూలంగా స్పందించి రేణుక ఎల్లమ్మ దేవి కళ్యాణానికి హాజరవుతున్నట్లు ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు. రెండు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని వారన్నారు.

## రైల్వే ట్రాక్ పై గుర్తుతెలియని యువకుని శవం



**మనోహరాబాద్, మార్చి 3. సిరి న్యూస్** మండలంలోని కూచారం రైల్వే గేట్ డిల్లాయ గెస్ట్ హౌస్ సమీపంలో గుర్తు తెలియని యువకుని శవం మంగళవారం పడి ఉంది. వివరాలు ఇలా ఉన్నాయి. దాదాపు 25 సంవత్సరాల లోపు ఉన్న యువకుడు రైల్వే ట్రాక్ పై మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. ఇతని చేతి మీద పచ్చ బొట్టు మరియు సాయి, అమ్మ అని చేతి మీద పచ్చ ఉందన్నారు. ఎవరికైనా తెలిసి ఉంటే రైల్వే పోలీస్ లకు తెలియజేయాలి అని వారన్నారు

# అజంతా రాయలసీమ ఎక్స్ ప్రెస్ రైలు నిలుపుదలకు ఎంపీ కృషి



- **బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాగి రాములు వెల్లడి**

**రామాయంపేట, మార్చి 3 (సిరి న్యూస్)** రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో అజంతా, రాయలసీమల ఎక్స్ప్రెస్ రైళ్ల నిలుపుదలకు ఎంపీ రఘునందన్ రావు ప్రత్యేక దృష్టి సారించారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాగి రాములు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఎంపీ రఘునందన్ రావు, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ను కలిసి ఈ విషయమే చర్చించారని తెలిపారు. మెదక్ పార్లమెంటు పరిధిలోని అక్కన్నపేట రైల్వే స్టేషన్లో ప్రయాణికుల సౌకర్యార్థం అజంతా ఎక్స్ప్రెస్, రాయలసీమ ఎక్స్ప్రెస్ రైళ్ల నిలుపుదల కల్పించాలని ఎంపీ జీఎంను ప్రత్యేకంగా కోరారన్నారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికను దృష్టిలో ఉంచుకుని, రైల్వే బోర్డు ద్వారా సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారని తెలిపారు. పార్లమెంటు పరిధిలోని సమస్యల పరిష్కారానికి ఎంపీ రఘునందన్ రావు చూపిస్తున్న చొరవ పట్ల బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు హర్షం వ్యక్తం చేశారు. "అక్కన్నపేట, రామాయంపేట ప్రాంత ప్రజల తరఫున, భారతీయ జనతా పార్టీ కార్యకర్తల తరఫున ఎంపీ కి



హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాం అన్నారు. అతి త్వరలోనే అక్కన్నపేటలో ఈ రైళ్లు నిలుస్తాయన్న నమ్మకముందున్నారు. ప్రజా సమస్యల పట్ల వారికున్న అంకితభావానికి ఇది నిదర్శనం" అని ఆయన పేర్కొన్నారు..

# గ్రహణం వేళ ఆశ్చర్యకర ఘటన



- **రోలు లో రోకలి నిలిచిన దృశ్యం..**

**హత్నూర, మార్చి 03, (సిరి న్యూస్)** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం పరిధిలోని సిరిపురం గ్రామంలో గ్రహణం సందర్భంగా ఒక ఆశ్చర్యకర ఘటన చోటు చేసుకుంది. గ్రామంలో చంద్రగ్రహణం ఉండడంతో సారా భారతమ్మ లింగం గౌడ్ ఇంట్లో గ్రహణ సమయాన రోలు లో రోకలి నిలుపగా స్వయంగా నిలిచినట్టు గమనించారు. గ్రామస్తుల వివరాల ప్రకారం, గ్రహణం ప్రారంభమైన పట్టి నుండి గ్రహణం అయిపోయే వరకు కొద్దిసేపటికే ఈ సంఘటన చోటు చేసుకుంది. సాధారణంగా పడిపోవాల్సిన ఆ వస్తువు సుమారు కొన్ని నిమిషాల పాటు నిటారుగా నిలిచినట్టు చెబుతున్నారు. ఈ ఘటనను చూసిన స్థానికులు ఆశ్చర్యానికి గురై, వెంటనే మొబైల్ ఫోన్లలో చిత్రీకరించారు. ఈ విషయం గ్రామంలో వేగంగా వ్యాపించడంతో కొందరు దీనిని గ్రహణం ప్రభావంగా భావించగా, మరికొందరు ఇది యాదృచ్ఛికమని అభిప్రాయపడ్డారు. అయితే శాస్త్రవేత్తల ప్రకారం గ్రహణం సమయంలో గురుత్వాకర్షణలో ప్రత్యేక మార్పులు ఉండవని, ఇలాంటి ఘటనలు భౌతిక సమతుల్యత (బ్యాలెన్స్) కారణంగా సంభవించవచ్చని చెబుతున్నారు. గ్రామంలో చోటుచేసుకున్న ఈ ఘటన




ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

# నాగ్సన్ పల్లిలో హోలీ సంబరాలు

**సదాశివపేట. మార్చి3 (సిరిన్యూస్)** సదాశివపేట మండలంలోని నాగ్సాన్ పల్లి గ్రామంలో సర్పంచ్ కాశీపురం రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు నిర్వహించారు. గ్రామంలో ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాలడి ప్రశాంత్, వార్డు సభ్యులు రవి, ఆంజనేయులు గౌడ్, సుధాకర్, నర్సింలు, జగదీశ్వర్, నరసింహ గౌడ్, మాజీ సర్పంచ్ శేఖర్, మాజీ ఉపసర్పంచ్



గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పటాన్ చెరు కాలనీలలో రంగుల పండుగ వేడుకలు




**పటాన్ చెరు, మార్చి 3, (సిరి న్యూస్):** పటాన్ చెరు పట్టణం పరిధిలోని వివిధ కాలనీలలో మంగళ వారం నాడు హోలీ పండుగ జరుపుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఈ పండుగ బుధవారం జరుపుకోనున్నారం పట్టణం పరిధిలోని నవ్య ది గ్రాండ్ కాలనీలో రంగుల పండుగ ఘనంగా నిర్వహించారు. సోమ వారం రాత్రి సంప్రదాయ బద్దంగా కాముడి ని కట్టెలు పేర్చి కాల్చారు. మంగళ వారం ఉదయం 9 గంటల నుంచే చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ఒకరి పై ఒకరు రంగులు చల్లుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ అధ్యక్షులు కే వి రవీందర్, సభ్యులు మూర్తి, గోపాల్, రాజేష్, కాశీ విశ్వనాథ్, నవీన్, ఫణి, తదితరులు పాల్గొన్నారు.





# మల్లికార్జున స్వామి సన్నిధిలో ఎస్సై రాజేష్ నాయక్‌కు సన్మానం



**మునిపల్లి, మార్చ్ 3 (సిరి న్యూస్):** మునిపల్లి మండల పరిధిలోని కంకోల్ ముదుంపల్లి గ్రామంలో గల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయాన్ని మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్ దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందిన అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి స్మారక చిహ్నం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరన్న పటేల్, బాయికాడి సంగమేశ్వర్, బాయ్ కాడి వీరన్న, రామ్ వీరిశెట్టి, రాఘవేందర్, మరుపల్లి మల్లన్న, ఎంపల్లి నవీన్, రాసప్ప తదితరులు పాల్గొన్నారు.





# రామాయంపేటలో ఘనంగా హోలీ సంబరాలు

- మిన్నేంటిన ఆనందాలు
- ఒకరిపై ఒకరు చల్లుకున్న రంగులు

**రామాయంపేట, మార్చి 3 (సిరి న్యూస్)** రామాయంపేట పట్టణములో హోలీ సంబరాలు మిన్నంటాయి.. అయితే పట్టణంలో ఆదివారం రాత్రి కామ దానం నిర్వహించారు, సోమవారం కొంతమంది, మంగళవారం కొంతమంది హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఇంకొంతమంది బుధవారం నాడు కూడా పండుగ సంబరాలు చేసుకుంటారని సమాచారం. చిన్నపిల్లల దగ్గర నుంచి పెద్దవారి దాకా, మహిళలు, పురుషులు హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. విభేదాలను మరచిపోయి, వైరం వదిలి, ప్రేమతో పరస్పరం ఆలింగనం చేసుకున్న రోజు హోలీ..చెడును దహనం చేసి మంచిని ఆహ్వానించే ఆనందోత్సవం —— హోలీ. రంగుల సందడితో మెరిసిపోయింది రామాయంపేట పట్టణం.. రంగుల హరివిల్లుల మధ్య, నవ్వుల కిలకిలారావాలతో, డీజే మ్యూజిక్ బీట్‌లతో రామాయంపేట పట్టణం హోలీ సంబరాల్లో తేలిపోయింది. పండుగ అంటే ఇదే అనిపించేలా ప్రతి వీధి రంగులతో కళకళలాడింది. యువత డీజే మ్యూజిక్‌కు తాళం వేసి ఉత్సాహంగా నృత్యాలు. చిన్నారులు పిచ్కారీలతో రంగులు చల్లుకుంటూ హ్యాపీ హోలీ అంటూ నినాదాలు.. మహిళలు ఇంటి ముందు రంగులాడుతూ, ప్రత్యేక వంటకాలు పంచుకుంటూ ఆనందం పంచుకున్నారు. పెద్దలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. “చెడుపై మంచికి విజయం సాధించిన ప్రతీకగా జరుపుకునే హోలీ పండుగ... ఈసారి రామాయంపేట పట్టణంలో మరింత ఉత్సాహంగా జరిగింది. చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రతి వాడలో ప్రజలు రంగులు చల్లుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. రంగుల పండుగ మాత్రమే కాదు, హృదయాలను కలిపే స్నేహ పండుగగా హోలీ నిలిచింది.” “ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా అందరం కలిసి హోలీ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది. విభేదాలు మరిచి అందరం ఒక్కటిగా ఉండాలి.” అంటూ పలువురు వ్యాఖ్యానించారు. రంగులు కడిగితే పోతాయి... కానీ ఈ రోజు పంచుకున్న ప్రేమ, స్నేహం మాత్రం చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు.ఆనందాన్ని పంచే పండుగ... హోలీ... సంబరాలు రామాయంపేట పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ లో కూడా (కెసిఆర్ కాలనీ) హోలీ పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి.









# భారతీ నగర్‌లో ఘనంగా పొంగల్ మహోత్సవం



- కేరళ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అట్టుకల్ అమ్మవారి వేడుకలు

**రామచంద్రపురం(సిరి న్యూస్ 03):** భారతీనగర్ డివిజన్ పరిధిలోని యెల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో కేరళ సంఘం ఆధ్వర్యంలో అట్టుకల్ అమ్మవారి ఆశీస్సులతో పొంగల్ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కేరళ సాంప్రదాయాలను ప్రతిబింబించేలా దేవాలయ ప్రాంగణాన్ని అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగాయి. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఉన్న వివిధ సంస్కృతులు, సంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని అన్నారు. స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై సంప్రదాయ రీతిలో పొంగల్ నైవేద్యాన్ని సమర్పించారు. సాంస్కృతిక ప్రదర్శనలు, భజనలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. కార్యక్రమంలో అనీష్, బిన్ను, సుదర్శన్, అనిల్, బిజు తదితరులతో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ గౌడ్, చిన్న, రాకేష్, మునీందర్ పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకులు ఆదర్శ్ రెడ్డిని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ఎం.అనూషకు పీహెచ్.డీ

**పటాన్ చెరు, మార్చి 3, (సిరి న్యూస్):** ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసిన హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని ఎం.అనూషను డాక్టరేట్ వరించింది. బయోలాజికల్ మ్యాట్రిక్స్ లో ఎంచుకున్న ఔషధాల అంచనా కోసం ఎల్సీఎంఎస్/ఎంఎస్ పద్ధతుల అభివృద్ధి, ధ్రువీకరణ' అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాంరెడ్డి గొడెల మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. అనూష పరిశోధన, మానవ ప్లాస్మాలో క్యాన్సర్ నిరోధక ఔషధాలైన అస్కిమినిబ్, ఫ్రక్విన్టినిబ్, లుర్బినెక్టెడిన్ లను లెక్కించడానికి సున్నితమైన ఎల్సీఎంఎస్/ఎంఎస్ పద్ధతులను అభివృద్ధి చేసి ధృవీకరించినట్టు తెలియజేశారు. ధృవీకరించబడిన పద్ధతులు అద్భుతమైన ఖచ్చితత్వం, ఖచ్చితత్వంతో పాటు స్థిరత్వాన్ని చూపించాయన్నారు. అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ మండలి మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండడంతో పాటు, ఫార్మకోకైనెటిక్, జీవ లభ్యత, క్లినికల్ అధ్యయనాలకు అనుకూలతను ప్రదర్శించాయని వివరించారు. అనూష సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ,



ఫార్మసీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.శివకుమార్, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు ఆమెను అభినందించారు.

# వెల్దుర్తి మండలంలో కేరింతల కేలి




**వెల్దుర్తి మార్చి 03, (సిరి న్యూస్):** వెల్దుర్తి మండల కేంద్రంలో హోలీ పండుగ పర్వదినం సందడి వాతావరణంలో జరిగింది. ముఖ్యంగా చిన్నారులు రంగురంగుల కలర్లు చల్లి కేరింతలు కొడుతూ హోలీ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. కాలనీలు, వీధుల్లో ఉదయం నుంచే పిల్లల అల్లరి సందడి కనిపించింది. ఒకరిపై ఒకరు రంగులు పోసుకుంటూ, నీటి తుపాకులతో ఆడిపాడుతూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. తల్లిదండ్రుల సమక్షంలో సురక్షితంగా వేడుకలు నిర్వహించారు. ఎటువంటి అపశృతి లేకుండా హోలీ పండుగను చిన్నారులు సంతోషంగా జరుపుకోవడం విశేషం. అంతే కాకుండా మండల కేంద్రంలో హోలీని ప్రత్యేక ఆచారంగా జరుపుకుంటారు. ఒకరోజు ముందుగానే హోలీ పండుగ జరుపుకొని అదే రోజు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామస్తులంతా సాయంత్రం తాడును ఊరేగింపు చేసి హనుమాన్ దేవాలయం వద్దకు చేరుకుని రెండు గుంపులుగా విడిపోయి తాడు పట్టుకొని ఎదురుగా ఉన్న వారిపై పిడుగుద్దులు, గుద్దుతరు ఈ ఆచారం కొన్ని సంవత్సరాల నుండి వస్తుందని అలా చేయడం వలన గ్రామానికి మంచి జరుగుతుందని అలాగే గ్రామస్తులు సుఖసంతోషాలతో ఉంటారని వారి యొక్క నమ్మకమని గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు గ్రామ సర్పంచ్ ఆదర్శ్ ఉపసర్పంచ్ శ్రవణ్ కుమార్ అలాగే ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రంగుల సందడిలో కంకోల్



**మునిపల్లి, మార్చి 3 (సిరి న్యూస్):** మునిపల్లి మండల కంకోల్ గ్రామంలో హోలీ పండగను గ్రామస్తులు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఉదయం నుంచే యువకులు, పెద్దలు కలిసి పరస్పరం రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో హర్షధ్వానాలు మార్మోగాయి.పండగ సందర్భంగా గ్రామమంతా ఉత్సాహ వాతావరణం నెలకొంది.ఈ వేడుకలలో గ్రామ సర్పంచ్ మమత నాగేష్, వీరన్న పాటిల్, శ్రీశైలం స్వామి, విజయ్ కుమార్ స్వామి, ప్రభు, రమేష్ యాదవ్, కలపల్లి చింటూ, ప్రవీణ్, వినోద్ కుమార్ తో పాటు గ్రామ యువకులు పాల్గొన్నారు.

# ఈదులనగులపల్లిలో ఘనంగా హోలీ వేడుకలు

- లిటిల్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో రంగుల సందడి



**రామచంద్రపురం(సిరి న్యూస్ 03):** ఈదులనగులపల్లి గ్రామంలో లిటిల్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో హోలీ పండుగను అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. గ్రామం మొత్తం రంగుల మయం కాగా, యువత, చిన్నారులు, మహిళలు, పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొని ఆనందోత్సాహాలతో వేడుకలను జరుపుకున్నారు. సంగీతం, సాంస్కృతిక కార్యక్రమాల మధ్య పరస్పరం రంగులు చల్లుకుంటూ "హ్యాపీ హోలీ" శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్నేహభావం, ఐక్యతకు ప్రతీకగా నిలిచే ఈ పండుగను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా శాంతియుతంగా నిర్వహించడం విశేషం.కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక యువ నాయకులు పాల్గొని యువతను అభినందించారు. సమాజంలో సోదరభావం, ఐక్యత మరింత బలపడేలా ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని లిటిల్ స్టార్ యూత్ సభ్యులు తెలిపారు.హోలీ వేడుకలతో ఈదులనగులపల్లి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# ఆనందంగా హోలీ సంబరాలు



**నర్సాపూర్ మార్చి 3 (సిరి న్యూస్)** హోలీ పండుగ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర కాలనీలో పిల్లలు పెద్దలు హోలీ సంబరాలు జరుపుకున్నారు పండుగ సందర్భంగా మంగళవారం సెలవు దినం కావడంతో పిల్లలు ఆనందంగా ఒకరి కొకరు రంగులు చల్లుకుంటూ హోలీ సంబరాలు జరుపుకున్నారు

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.